# లవ్ స్టోరీ వీక్‌నెస్

"హాయ్... మదన్..."
వెళుతున్న అతను వెనక్కి తిరిగి చూశాడు...
ఆ అందమైన...స్వీట్ సిక్స్‌టీన్...అతని వైపే చూసి నవ్వుతోంది...

అతను ఆమెను గానీ... అంతటి అందగత్తెను గానీ... ఎప్పుడూ చూళ్ళేదు.

'ఎవరో అనుకొని పిలిచుంటుందిలే' అనుకుని అతను తనదారిన పోబోతుండగా... ఆ అమ్మాయి వెనక పరిగెత్తుకుని వచ్చి... చెయ్యి పట్టుకొని "హాయ్... మదన్... ఏంటమ్మా అలిగావా" అంది బుంగ మూతి పెట్టి...

ఆ అమ్మాయి స్పర్శకి... ఒళ్ళు ఝల్లుమంటుంటే మరోవైపు అంత అందం దగ్గర్నుంచి చూసి వళ్ళు వశం తప్పుతోంది.

"హాయ్... ఏంటి మాట్లాడవ్. నిన్న సినిమాకు నీతోపాటు రానందుకే కదా. నీకేంటి మగమహారాజువి. మాలాంటి పెళ్ళికాని అమ్మాయిలకు అంత స్వేచ్ఛ వుంటుందా... ఇంట్లోనూ వీధిలోనూ ఎన్నో ఇబ్బందులు. అందుకే నిన్న పిలుకాలేదు..." అలా ఆ అమ్మాయి చెప్పుకుంటూ పోతోంది.

అతనికి మెల్లిమెల్లిగా అర్థమవసాగింది. 'అచ్చు తన లాగే మదన్ అనే వ్యక్తి వున్నాడన్నమాట. వాడు ఈ పిల్లకి బహుశా లవరై వుంటాడు. వాడిలాగే నేనుండి వుంటాను. వుంటాను... ఏమిటీ ఈ అమ్మాయి ఇంత దగ్గరకొచ్చి కూడా కనుక్కోలేదంటే అచ్చుగుద్దినట్లు తామిద్దరం ఒకే పోలిక అన్నమాట. ఈ ఛాన్స్ వదులుకోరాదు! ఈ అవకాశాన్ని వదులుకుంటే తానొక వెధవ అవుతాడు!!'

"ఏయ్... ఏంటలా వున్నావ్" అందా అమ్మాయి చెయ్యి గిల్లుతూ...

"అదే నిన్న నిన్ను సినిమాకు రమ్మని ఎంత బతిమలాడినా రానందుకు" అన్నాడు రంగంలోకి దిగుతూ.

"అందుకేనా ఈ అలక. అయితే ఈ రోజు మా ఇంట్లో వాళ్ళంతా ఏదో ఫంక్షన్‌కెళ్ళారు. మనం శ్రీ. సాయంత్రం సినిమాకెళ్దామా" అందా అమ్మాయి... నోట్లో నాలుకని అదోలా తిప్పుతూ.

ఆ సైగలను అర్థం చేసుకోనంత వెర్రివాడు కాదతను. తనిరోజు నక్కను తొక్కొచ్చినట్లు సంబరపడిపోతూ.. దగ్గరకు లాక్కోబోయాడు. కానీ అది నల్గురూ తిరిగే ప్రదేశం కావడంతో ఆ పని చేయలేదు.

"అదేంటి ఎప్పుడూ తీయగా రోజీ అని పిలిచేవాడివి... డార్లింగ్ అంటున్నావ్" అంది సందేహంగా.

"అదా... అదీ... ఏంటో అలా పిలవాలనిపించింది... పిల్చాను" తడబడ్డాడు 'తాను 'మదన్' కాదని ఈమెకు కొంపదీసి తెలియలేదుగదా' అనుకుంటూ.

"పిచ్చి మదన్ నువ్వెలా పిల్చినా నాకు ఓకేనే" అంది అవలోకగా నవ్వుతూ.

ఆ అమ్మాయిని అలా దగ్గరగా చూస్తూ నిగ్రహం కోల్పోతున్నాడు అతను. 'ఈ అందాన్ని వెంటనే సొంతం చేసుకోకపోతే ఇక జీవితం వృధా... అందులోనూ ఆ మదన్‌గాడూ ఈ అమ్మాయీ చాలా క్లోజ్ లాగుంది. ఇంకాస్త శ్రమ తీసుకుంటే.... ఈ పిల్లను తేలిగ్గా పడెయ్యొచ్చు. ఆ తర్వాత... ఈ పదహారేళ్ళ పడుచు అందం, యవ్వనం... తనవే.....'

"ఏయ్ మదన్... ఏంటాలోచిస్తున్నావ్"

ఆలోచన్లోంచి బయటపడ్డాడు అతను. "నీ గురించే ఆలోచిస్తున్నాను" అన్నాడు.

రచయిత చిరునామా:

ఎల్లూట్ల ఉదయకుమార్
9–130 లక్ష్మీబజార్
రాయదుర్గ్– 515 865

"ఊ చెప్పు... ఏంటి ఈ రోజు మన ప్రోగ్రాం... మా వాళ్ళంతా రేపు ఉదయాన్నే వచ్చేస్తారు" అంది.

"ఏముందీ... ఈవినింగ్-పిక్చర్-నైట్ డిన్నర్-అటు నుంచి మీ ఇంటికి-అట్నుంచి అలా నీ బెడ్రూమ్‌లోకి అట్నుంచి అలా అలా" అన్నాడు అతను.

"ఏయ్ చాల్లే నీకెప్పుడూ అవాలోచనలే" సిగ్గుతో అంది.

మూతి ముడుచుకున్నాడతను.

"ఏయ్ అలిగావా. సరేలే ఆలోచిద్దాం. మరోసారి కావాలనకూడదు. అదీ మన పెళ్ళికి మన వాళ్ళంతా ఒప్పుకుంటున్నారు కాబట్టి... నేనూ ఈ విషయంలో ఒప్పుకుంటున్నాను" అంది సిగ్గుగా. ఎగిరి గంతెయ్యబోయి చుట్టూ చూసి ఆగిపోయాడు అతను. 'అబ్బా ఏం అదృష్టంరా నీది! తంతే గారెల బుట్టలో పడ్డావ్!! నాయనా మదన్... ఎక్కడున్నావోగానీ నీ రూపానికి జోహార్లయ్యా... నీ ఛాన్స్ నాదే!' అతని మనసంతా ఆకాశంలో తేలుతున్నట్లుంది. ఈ అందం రాత్రికి తనది కాబోతోంది. అతను ఆలోచనల్లో తేలిపోతుండగా తున్నాడు. ఇంతలో ఓ వ్యక్తి వాళ్ళ దగ్గరకు వచ్చాడు.

"ఏరా మదన్... పొద్దుట్నుంచీ కనబడ లేదే" అని ఆ అమ్మాయివైపు తిరిగి "ఏమ్మా బాగున్నావా ఎప్పుడు మీ పెళ్ళి... మాకు నవ్వన్నం" అంటూ భుజాలపై చేతులు వేశాడు.

'ఇతనెవరో మదన్‌కు చాలా క్లోజ్‌లా వున్నాడు...' అని అనుకున్నాడతను. 'ఇతనితో క్లోజ్‌గా వుండాలి!'

"అవున్రా. ఏదో పనుంది. అందుకోసం కనిపించ లేదు. నువ్వెక్కడికి బయల్దేరావ్" తనే మదన్ అని నమ్మేలాగ నటించాడతను.

"ఎక్కడికేంట్రా... బదుద్దామ్ నీ దగ్గరికే" అన్నాడు సరదాగా వీపుమీద చరిచి...

"నా దగ్గరికా... ఎందుకూ" అన్నాడతడూ అదే విధంగా అతనివీపుపై చరచి...

"ఎందుకా! ఏంట్రోయ్ నిన్నటి విషయం... మర్చిపోయావా" అనుమానంగా అడిగాడతను.

గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లయ్యింది. 'నిన్నటి విషయం తనకెలా గుర్తుంటుంది. అసలు తను మదన్ అయితే గదా. కానీ గుర్తు లేదంటే అనుమానం రావచ్చు అనుమానం రాకుండా చూడాలి!'

"గుర్తు లేకేం గుర్తుంది. ఆ విషయమే గదా... బాగా గుర్తుంది" అన్నాడు నవ్వుతూ.

"హమ్మయ్య బతికించావ్ రా లేకపోతే ఇంకేమైనా వుందా... ఐదు వందలు గోవిందా" అన్నాడు ఆ ఫ్రెండ్.

"ఐదు వందలా" అర్థం కాక అడిగాడతను.

"ఏంట్రా... ఇందాక గుర్తుందన్నావ్... అసలు ఏంటి నీ వాలకం... నువ్ అసలు మదన్‌వేనా" అనుమానంగా అడిగాడు మదన్ ఫ్రెండ్.

'ఇవ్వడు కాదంటే ప్లానంతా మటాష్ అయిపోతుంది. అందులోనూ ఈ రోజీకి అనుమానం రావచ్చు. అందిన పండు చేజారిపోతుంది. పోతే ఐదువందలేగా... ఐదు




కాలంపాటూ గుర్తుండేంత అనుభవాన్ని ఈ అందంతో పంచుకోవచ్చు...' అనుకున్నాడతను.

"ఏంట్రా ఆలోచిస్తున్నావ్... ఇంకా గుర్తు రాలేదా! ఏమ్మా... నిన్న వాడికి ఏదో అవసరంగా వుందని అంటే నీ ఎదురుగానే ఇచ్చాను గదా. డబ్బు రేపు ఖచ్చితంగా ఇస్తానని అన్నాడు గదా"

"అవును మదన్... ఏంటి మర్చిపోయావా" అంది అనుమానంగా.

"అబ్బే నేనెందుకు మర్చిపోతాను... గుర్తుంది. ఇదిగో ఇవ్వడానికే తెచ్చాను. మీకు గుర్తుందో లేదో టెస్ట్ చేశాను అంతే" అంటూ నవ్వుతూ జేబులోంచి ఐదు వందలు తీసి అతని చేతికిచ్చాడు.

"థాంక్స్‌రా. ఏమ్మా ఈ రోజు అమ్మా వాళ్ళంతా ఆ ప్రోగ్రాంకు వెళ్ళారు కదా. మీరు ఏదైనా ప్రోగ్రాం పెట్టుకోండి" అన్నాడు మదన్ లాగున్న అతనివైపు చూసి కన్నుకొడుతూ...

"పో అన్నయ్యా. నువ్వెప్పుడూ ఇంతే" అంది సిగ్గుతో.

"పోతానమ్మా బెస్టాఫ్‌లక్" అనేసి అతని భుజం తట్టి- డబ్బుతో వెళ్ళిపోయాడు మదన్ ఫ్రెండ్.

"మదన్ నేనింటికెళ్ళి డ్రెస్ చేంజ్ చేసుకుని వస్తాను. ఇద్దరం కల్సి పిక్చర్-అట్నుంచి అటే' నవ్వింది.

అతని మనసంతా ఏదోలా అయింది ఆ నవ్వు చూసి. అతని కళ్ళముందిప్పుడు ఐదు వందలు లేవు. అమ్మాయి అందాలు పరుచుకున్నట్టు కనిపిస్తున్నాయి.

ఏ పిక్చర్‌కు రావాలో చెప్పింది. అక్కడే ఎవరూ చూడకుండా ఆ అమ్మాయి చేతిని ముద్దుపెట్టుకున్నాడు...

"ఏయ్ ఏంటా తొందర... కాస్త ఆగు... కరెక్ట్ డ్రైవ్‌కి థియేటర్ దగ్గరికి వస్తాను రెడీగా వుండు" అంటూ గాల్లో ఓ ముద్దు విసిరి... నవ్వుతూ వెళ్ళిందా అమ్మాయి.

రాత్రికి జరగబోయే ఆ... ఆనందపు సంగమాలనూ, సంఘటనలను ఊహించుకుంటూ తన అదృష్టానికి సంబరపడిపోతూ... ఇంటిదారి పట్టాడతను.

* * *

"నీకు బుద్ధుందా. వెయ్యి అడగాల్సింది" రోజీ అంది మదన్ ఫ్రెండ్ లాగా వచ్చిన అతనితో...

"వెయ్యి... సర్లే... వాడి మొహం సరిగ్గా చూశ్చేదా" అన్నాడతను డ్రెస్ చేంజ్ చేసుకుంటూ.

"సర్లే ఎంతో ఒకంత. మొత్తానికి నువ్వే మదన్ అనుకుంటున్నాడు" పెద్దగా నవ్వుతూ అందా అమ్మాయి.

"ఒక అందమైన అమ్మాయి మదన్ కాదు... మంకీ అన్నా కూడా ఇలాంటి వాళ్ళు పడిపోతారు" అన్నాడతను.

"నేను చెప్పానుగా. ఇలాంటి మగాళ్ళున్నంతవరకూ మన వ్యాపారానికే లోటూ వుండదని" అందా అమ్మాయి.

"సర్లే పద. ఈ వూర్లో చాలా కాలమైంది. క్యాంప్ మారుద్దాం" అంటూ... ఇద్దరూ వెళ్ళిపోయారు.

* * *

ఇవేమీ తెలియని అతను రెట్టింపు మేకప్‌తో థియేటర్ దగ్గర నిలబడి రోజీ కోసం వెయిట్ చేస్తున్నాడు. ●

## ఇష్టమేనా?

నాలుగు దిక్కుల్నీ
పిలిచి
ఈ ప్రపంచానికి దూరంగా
తీసుకువెళ్ళి
నాలుగు గోడలుగా చేసుకుందామా
ఆకాశాన్ని విన్నదిగా చేసి
స్లాబ్ వేద్దామా!
చుక్కల డిజైన్ బాగుంటుంది కదూ!
సూర్యచంద్రుల్నీ
దీపాలుగా పెట్టుకుని
పైరగాలి మంచంపై
పరువాన్ని పరచి
ఆశల మెత్తలపై తల ఆనించి
సిగ్గు వెలికితీసి
దుప్పటిగా కప్పుకొని
ఇద్దరం ఒక్కటవుదామా!

[redacted]